

# చివరి ముచ్చట

పదకొండయింది!

కొత్త స్టెనో అతి వయ్యారంగా టైప్ చేస్తోంది. ఆ పిల్ల నా జాగ్గా వుండడంవల్ల చేసే మొండిపని సైతం నా జాగ్గానేవుంది. ఆ పిల్ల వేళ్ళల్లోవున్న చురుకుతనం ఉత్సాహంగావుండి టైప్ మిషన్ని గడగడ లాడిస్తోంది. ఆ పిల్ల దగ్గిరున్న నోట్సుని చుట్టు పక్కలికి పంచి యిచ్చేస్తోంది. ఆ పిల్ల పెదాలమీద చిర్నవ్వు చేయవలసిన బండ పనిని ఖాతరుచేయకుండా వెలుగుతూనే వుంది.

ఇంత పరిశీలించిన తరువాత పద్మ తల దించుకుని చాలా బాధగా అనుకుంది.

'నేనీ ఉద్యోగంలో చేరి పన్నెండేళ్ళు!'

● ● ●

పద్మ పుట్టింతర్వాత మిగత ముగ్గురూ పుట్టేరు. పెద్దది చెల్లెలు, చిన్నవాళ్లిద్దరూ తమ్ముళ్లు. పన్నెండేళ్ళ క్రితం - నాన్న పోయినాడు - అమ్మతోపాటు వాళ్ళందరూ ఏడ్చేరు. నాన్న పోవడం మూలంగా తమ కుటుంబానికి రాబోయే చిక్కుల్ని సైతం తలుచుకుని మరింత ఏడ్చింది పద్మ.

నాన్న పోయిం తర్వాత - ఒకనాడు

"అమ్మా! నే నుద్యోగం చేస్తాను" అన్నది పద్మ దృఢ నిశ్చయంతో.

అమ్మ బిత్తర చూపులు చూస్తూ ఖంగారుగా అన్నది -

"నువ్వా. ఉద్యోగమా?"

పద్మ చాలా ధైర్యంగా సమాధానమిచ్చింది.

"ఉద్యోగం చేయాలి. తప్పదు. నాన్న ముద్దుకొద్దీ చదివించిన చదువు ఆధారంగా గలదాన్ని. పెద్దదాన్ని. మిగతా ముగ్గురూ పసివాళ్లు. నువ్వలా ఆశ్చర్యపోతూ ఆలకించకు. నే నుద్యోగంచేసి మిగతా ముగుర్నీ చదివిస్తాను. ఇంక నువ్వేమీ ఆలోచించకు. నన్ను ఉద్యోగం చేయనీ...."

అమ్మ ఏడ్చింది. ఏడుస్తూ చెప్పింది.

"వద్దు పద్మా! నా మాట విను. నిన్ను అల్లారుముద్దుగా పెంచుకున్నాం. నాన్నగారి గుండెవి నువ్వు. పైగా ఆడపిల్లవు. నువ్వు ఉద్యోగంచేసి మమ్మల్ని పోషించే బాధ్యత నువ్వనుకున్నంత సుళువుకాదు. సుకుమారపు పిల్లవుగనక అంత మాటన్నావు పద్మా. చాలు. ఆ మహానుభావు డిచ్చివెళ్ళింది యింత వుంది. నీ పెళ్ళి చేసి...."

పద్మ యింక వినదలుచుకోలేదు.

"అమ్మా నువ్వు, నాన్న కూడబెట్టిందంతా ఎవడో ఒక అయ్య చేతిలో వుంచేసి మీరింకేముంది ఈసురోమని బతుకు తూంటే అక్కడ ఆ అయ్యదగ్గిర నేను సుఖాలు పొందుతుంటాను. అంతేనా. చాలా మంచి సలహానే చెప్పేవు. ఇంక వూరుకో. నా ప్రయత్నానికి అడ్డం రాకు. ఎలా జరగవలసింది అలానే జరుగుతుంది."

పద్మ చేసే ఉద్యోగంతో కాలం జరుగుతూనే వుంది.

చెల్లెల్ని చదివించడమే గాకుండా, సంగీతం కూడా నేర్పించింది. మగపిల్లలిద్దర్నీ చాలా శ్రద్ధగా కనిపెట్టుకుంటూ అతి జాగ్రత్తగా పెంచింది. నిత్యమూ ఎదురయ్యే చిల్లర సమస్యల్ని దాచిపెట్టి తల్లి మనసుకి చీకాకు కలక్కుండా జాగ్రత్త పడింది.

అయితే -

బాధ్యతల్ని నెత్తికెత్తుకున్న ఒకటి రెండు సంవత్సరాల్లోనే పద్మలో గోచరించిన మార్పుకి ఆ తల్లి బేజారెత్తి పోయింది.

పద్మ ఆడపిల్లా? మగవాడా?

బజారు వెళ్ళాలి. వెచ్చాలు తెచ్చి యింటో వుంచాలి. పాలవాడూ, చాకలీ, చిల్లర కొట్టు శెట్టీ, టైలరూ యింకా అమాంబాపతు ఆపద్బాంధవుల్లో చిన్న చిన్న పేచీలూ, రాజీలూ, చిల్లర అప్పులూ యివన్నీ ఎవరు చేయాలి? ఆడదా? మగవాడా?

చదువుకుంటూన్న పిల్లలకి పుస్తకాలూ, కాగితాలూ వాళ్ళడిగే సినిమా డబ్బులూ, వాళ్ళు వాడే టాయిలెట్ సామాన్లూ వగైరా .... యివన్నీ ఎవరు యివ్వాలి? ఆడదా? మగవాడా?

ఆదివారాలు ఆఫీసు కెళ్ళడం, ఆఫీసరు దయా దాక్షిణ్యాలమీద ఆధారపడి పని చెయ్యడం, రాత్రిళ్లు సైతం ఆఫీసు కాగి

తాల్లో తలముంచి విసిగిపోవడంలాటి ఆఫీసు వ్యవహారాల్తో మనిషి సగమై పోవడం యివన్నీగూడా మగవాడికే చెందుతాయా? లేక ఆడపిల్లలగూడానా?

పద్మ తాలూకు ఈ ఔద్దూర్యం. ఆ పిల్ల అనుభవిస్తోన్న హింసనీ, అతిక్రమించిన ఈ త్యాగాన్నీ ఆ తల్లి భరించలేక 'ఉద్యోగం చాలింక, పెళ్లి చేసుకోమ'ని హితవు చేసిన్నాడు-పద్మ తల అడ్డంగా తిప్పి 'నన్ను విసిగించకని' విసుక్కునేది.

అమ్మ అన్నట్టు తన పెళ్లికి సైమైందేమోనని భయంతో, పద అద్దంలో చూచుకున్నప్పుడల్లా-ఆ అద్దంలో పద్మకి దిష్టిబొమ్మొకటి కనిపించేది.

'నే నేదో పోగొట్టుకుంటున్నాను. రోజు రోజుకీ నేను పోగొట్టుకుంటున్నది పెరుగుతూనే వుంది. అదొక దిష్టిబొమ్మ రూపంలో వుంది. ఈ బొమ్మ ఆకారంలో గానీ, మాట తీరులోగానీ, నడిచే నడకలో గానీ 'ఆడతనం' బొత్తిగా లేదు. ఈ బొమ్మకిరాబోయేరాకుమారుడెవడోగాని.... ఇంత గుండెగలవాడై వుండాలి ...ఆ గుండె నిండా ఆదరణ వుండివుండాలి....ఎక్కడున్నాడో?..'

నిజానికి ఆ రాకుమారుడు పద్మ పని చేస్తున్న ఆఫీసులోనే వున్నాడు. అతని పేరు జగన్నాధం. ఆఫీసులో తలొంచుకు పనిచేసుకుపోయే జగన్నాధం, ఆఫీసు నొదిలి పద్మతో వస్తూ తలొంచేవాడు కాదు.

అతను చాలా మాటాడేవాడు. మాటాడిందే మాటాడేవాడు. ఒక్కోతడవ అర్థం లేకుండానే మాటాడుతూ పద్మని వాళ్లింటి దగ్గిర దిగవిడిచి వెళ్లిపోయేవాడు.

ఈ దిగవిడిచి పోడాల్లో ఒర్పు నశించగా, ఒకనాడు పద్మతో తన ప్రేమ విషయం చెప్పుకున్నాడతను

"ఇంతకుముందు నే నెవర్నీ ప్రేమించలేదు. మీరు కనిపించిన తర్వాత, మీతో పరిచయమైం తర్వాత మరొకర్ని ప్రేమించాలనీ లేదు. అసలు, ప్రేమెందుకు కలిగిందని మీ రడిగితే నేను చెప్పలేనుగానీ మిమ్మల్నిమాత్రం ప్రేమించకుండా వుండలేను. ప్రతి సాయంత్రివూ మీతోపాటు నేనూ వచ్చె మిమ్మల్ని యింటిదగ్గిర విడిచి వెళ్లిపోతున్నాను. నిజమే - ఆ మూలంగా, మిమ్మల్నీ నన్నూ చాలామంది 'చాలా రకాలుగా' అనుకోడం నేనూ విన్నాను. అందరూ ఒకే రకంగా అనుకోడానికి ఒకే ఒక్క మార్గముంది. పెళ్లి, మనం పెళ్లి చేసుకుందాం. అందుకు మీ రంగికరిస్తే సంతోషిస్తాను."

జగన్నాధం బావుంటాడు. చెయ్యెత్తు మనిషి. తెల్లగా నున్నగా వుంటాడు. చేస్తున్న గుమాస్తా ఉద్యోగమే అయినా, కొత్త మనిషి కతను ఆఫీసర్లాగా వుంటాడు.

అతని పేదరికం అతన్ని దెబ్బ కొట్టింది గానీ లేకుంటే రాకుమారుడే గదా!

పద్మ సమాధానం చెప్పేందుకు వాయిదా వేసింది. నాలుగు రోజులపాటు ప్రేమ గురించి ఆలోచించింది. అయిదోనాటి సాయంత్రం, పార్కులో జగన్నాధంతో మాటాడింది.

"నన్నెందుకు ప్రేమించారోగాని-పాపం మీరు దురదృష్టవంతులు."

"ఏను" అన్నాడతను'

పద్మ అతని సమాధానం వినిపించుకోలేదు.

---

**•ఆదివిష్ణు•**

---

"మా నాన్న పోయేరు."

"తెలుసు."

"అమ్మ వుందిగానీ, సగం చచ్చి బతుకుతోంది."

"అయితేనేం?"

"మాటకి అడ్డం రాకండి సార్! నన్ను పూర్తిగా చెప్పనివ్వండి. నాకు ఒక చెల్లెలూ, ఇద్దరు తమ్ముళ్లున్నారు. ముగ్గుర్నీ చదివించే బాధ్యత వుంది. ఈ సంవత్సరమే చెల్లి పెళ్లిచేయాలి. నాన్న లేడుగదా...కనీసం నాకు అన్నయ్యంటూ ఎవడూ లేడాయె. మా యింటికి అన్నీ నేనే! నేను సంపాయించి తెస్తేనేగాని మా యింటో గడవదు. మేము తలపెట్టిన యజ్ఞం పూర్తికాదు. కనుక, నేను సంపాయిస్తూ నా వాళ్లని బాగు చేయాలి. నేను పెళ్ళి చేసుకుంటే - నాకో సంసారం తయారయితే..నేను పూర్తిగా మీదాన్నయిపోతే - జగన్నాధంగారూ- మా వాళ్లందరూ ఏమవ్వాలి సార్? ఆలోచించండి."

జగన్నాధం యివన్నీ పూర్వమే ఆలోచించి పెట్టుకున్నాడో ఏమో, తక్కున సమాధానం చెప్పేడు.

"నా గురించి మీరేమి అనుకుంటున్నారో పద్మగారూ...మన పెళ్లివల్ల మీ వాళ్లకేం కష్టం కలగదు. పైగా..,మనిద్దరం కలిసి వాళ్లందరి బాధ్యతల్ని పంచుకుందాం. సరేనా?"

అంత చల్లటి మాట విని తట్టుకునే బలం పద్మకి లేకపోవటంవల్ల - కన్నీరు పెట్టుకుంది.

"ఏడుస్తున్నారా?" అన్నాడు జగన్నాధం.

లేదని తలూపి కన్నీరు తుడుచుకుంది.

"మరయితే చేయి కలపండి" అన్నాడతను, తనచేతి నందిస్తూ.

చేయి కలిపింది పద్మ.

ఇద్దరూ లేచి నిలబడ్డారు. పార్కు విడిచి వచ్చేస్తుండగా పద్మ జగన్నాధంతో అన్నది.

"రేపో తడవ మా యింటికి రండి. అమ్మతో మాటాడవచ్చు."

—ఆ తరువాత రోజు జగన్నాధం పద్మ యింటికి వచ్చేడు వచ్చిముందుగదిలో కూచున్నాడు. జగన్నాధం వచ్చినవైనాన్ని తల్లికి విన్నవించింది కూతురు. తల్లీ కూతుళ్ళు వంటగదిలో కొంచెంసేపు మాటాడుకున్నారు.

"నేనతన్ని పెళ్లిచేసుకోవాలనుకుంటున్నాను."

"ఎవర్నీ - ముందు గదిలో కూచున్నతన్నేనా?"

"అవును."

"కాని, అమ్మడూ; అతను మన కులంవాడుకాదు. మనకంటే తక్కువ కులంలో పుట్టేడు. ఇన్నాళ్లూ నువ్వతన్తో కలిసి తిరుగుతూంటే నేనెంత బాధపడ్డానో తెలుసా? నువ్వేమనుకుంటావేమోనని నోరు మూసుకున్నాను-ఆ తిరగటం పెళ్లి వరకూ వస్తుందనుకోలేదు. ఒకే ఆఫీసులో

గ్రామ్స్: MIXT RES

Phone 7557

# నవభారత్ ఫెర్టిలైజర్స్

నాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధీనగరం, విజయవాడ-3.

## జ్యోతిబ్రాండ్ ఎరువుల మిక్చర్ల ఉత్పత్తిదారులు

గోల్డెన్ టొబాకో కం. (P) లిమిటెడ్, గుంటూరు.

నవభారత్ ఎంటర్ ప్రైజెస్ (P) లిమిటెడ్, గుంటూరు.

వి. వి. ఎస్ షుగర్స్ చాగల్లు వారికి

## సప్లయిదారులు

ఎసోసియేటెడ్ కన్సర్న్: మెస్సర్స్ సర్కార్ ఫెర్టిలైజర్స్ విజయవాడ-3.

మేనేజింగ్ పార్టనర్: అల్లూరి వెంకటేశ్వరరావు

పనిచేస్తున్నారు గనక స్నేహం ... కొంతవరకు మంచిదేగాని, అతన్ని నువ్వు పెళ్ళి చేసుకుంటే-నీ చెల్లెలిని పెళ్ళాడే పెద్ద మనిషెవ్వడు చెప్పు ? వంశ గౌరవంతో పాటు నీ చెల్లెలి భవిష్యత్తూ నీ చేతిలో వున్నాయె అమ్మడూ ! అందుచేత అతన్తో మర్యాదగా మాటాడి పంపించు. ఈ విషయం మనవాళ్ళ కెవరికైనా తెలుస్తే చాలా ప్రమాదం."

"అమ్మా."

"చెప్పవలసిందంతా చెప్పను. ఆ తర్వాత నీ యిష్టం. నీమీద ఆధారపడి బతుకుతూన్నవాళ్ళమైతే కావచ్చు. అంత మాత్రాన నువ్వుచేసే ప్రతిపనికి మేము తలలూపలేము పద్మా ?"

"నేను అతన్ని పెళ్ళి చేసుకుంటే పిచ్చి పనే అవుతుందా అమ్మా ''

"ఇంక నన్నేమి అడక్కు. నీకేం తోస్తే అది చెయ్యి. మేము నీకు బరువైతే మమ్మల్ని విడిచిపెట్టి అతన్ని పెళ్ళిచేసుకుని హాయిగా వుండు. ఏమ్చేసినా నాయిష్టమే. మా కోసం యింత కష్టపడుతున్నదానివి — నిన్ను కాదని మేమెందుకు నీ సుఖానికి అడ్డుపడాలి ?"

పద్మ మారు మాటాడక జగన్నాథం కూచున్న గదిలోకి వచ్చి అన్నది.

"నేను చాలా దురదృష్టవంతురాల్ని సార్ వెళ్ళిపొండి. ఇకనుంచి మనం స్నేహితులంగానే వుందాం. అంతకంటే ఎక్కువ ఆశించకండి. మరో చిన్న రిక్వెస్ట్ - ఇకనుంచి నాక్కనిపించే ప్రయత్నం చేయకండి. మేము మర్యాదస్థులం. అందుచేత సార్, మీకు పుణ్యం వుంటుంది - మరోతడవ నాక్కనిపించకండి."

ఏమనుకున్నాడోగాని శబ్దంగాలేచి వెళ్ళిపోయేశతను.

— చెల్లెలు పెళ్ళి నిర్విఘ్నంగా జరిపించింది పద్మ.

తను అవివాహితగావుండి, తనకంటె చిన్నదైన చెల్లెలు పెండ్లి చేయించడంలో విద్దూరాన్ని భరించగలదు గాని - తొందర పడి వరాయి కులస్థుడ్ని తన పెండ్లి చేసుకుంటే విరుచుకుపడే కులపెద్దలు పద్మ ప్రయోజకత్వాన్ని హర్షించేరు.

పెద్దతమ్ముడు తనకు నచ్చిన అమ్మాయిని ఎంచుకొని ఇల్లరికానికి తరలించి వాళ్ళ ద్వారా ఉద్యోగం సంపాయించి అక్కకు ఉత్తరాలు రాయడమే మాను కున్నాడు.

రెండోవాడు చదువుకుని పక్కనేవుడై పొరుగు రాష్ట్రంలో నాలుగేండ్లు సరిహ యిస్తూ - డబ్బు చాలడంలేదని అక్కకి అప్పుడప్పుడూ ఉత్తరాలు రాయడం మానడంలేదు.

ఈ మధ్య జగన్నాథం ఒక్కడే గాకుండా, భార్యా పిల్లల్తో రోడ్డు మీద కనుపిస్తానే వున్నాడు. అతనికి ఇద్దరు పిల్లలు చందమామలు. ఆవిడ అదృష్టానికి పద్మ ఈసు చెందడంలేదు. ఆవిడను చూచి తను పోగొట్టుకున్న స్వర్గానికి చింతపడడం అలవాటై పోయింది.

ఇంటిలో పాత మంచంమ్మీద తల్లి తాలూకు అనారోగ్యం, నిట్టూర్పులూ గమనించనప్పుడే పద్మ గుండెలలో ముళ్ళు గుచ్చుకున్నట్లు బాధపడేది.

"అన్యాయం చేశానే అమ్మడూ ! నీ సుఖాన్ని నేనే పాడుచేశాను. ముప్పై ఏళ్ళు పైబడ్డాయి నీకు. పిల్లాపాపతో కళకళలాడవలసిన నిన్ను మోడు చేశాను. నువ్వు పెంచిన నీ తమ్ముళ్ళూ, చెల్లెలూ నిన్ను మరచేరు. నీ నెత్తిన శనిలాగా నన్ను నీ దగ్గిరేవదిలి వాళ్ళు చేతులు దులుపుకున్నారు. నాకు చావురాక నిన్ను చంపుతున్నాను, ఇంకా నాకు సేవలెందుకు చేస్తావు చెప్పు ? నన్ను చావనివ్వు. నాదారిన నన్నొదిలినువ్వూ పారిపో..పారిపో..'

అని తల్లి ఏడుస్తున్న తరుణంలో పద్మ అనుకునేది —

ఇప్పుడు నేనెక్కడికి పారిపోయే దమ్మా ! లేటైపోయింది. నేనెక్కవలసిన రైలెప్పుడో వెళ్ళిపోయింది. ఇంకనేను పారిపోయి సుఖపడేదెక్కడ ?'

● ● ●

ఒంటిగంటయింది,

కొత్త స్టెనో వయ్యారంగాలేచి నిలబడి అంత వయ్యారంగానే పద్మని పలుకరించింది.

"కాఫీకి రారూ ?"

పద్మ కళ్ళింతవి చేసుకొని కొత్త స్టెనో వైపు చూస్తుండి పోయింది.

'ఇంతందమైన స్టెనో ఎన్ని కష్టాల్నెదుర్కోడానికి, ఎన్ని బరువులు మోయడానికీ. ఎంతెంత త్యాగాలు చేయడానికీ ఉద్యోగం చేస్తుందోగదా ! సం॥ల తరబడి ఈ బండచాకిరీ చేస్తూ, మొద్దుబారి రాయిలా బతుకుతూ, ఆడతనం మరచి కైనా మిగలక, రాకుమారుడెవడో కామిపొమ్మని, పెంచిన వాళ్ళవల్ల వంచింపబడి, చావు బ్రతుకుల మధ్య బతికే తల్లిని కాపాడుకునేందుకు నడుంకట్టి - అమ్మో స్టెనో ! ఇప్పుడే పారిపో .... నీ బాధ్యతల నుంచి, నిన్ను నమ్మినవాళ్ళనొదిలిపారిపో.. వెళ్ళిపో..' అనుకుంది పద్మ.


"లంచవరండి, అలా చూస్తారేం? అందరూ కాంటీన్కి వెళ్ళేరు. మన మిద్దరమే మిగిలేం. రండి" అన్నది స్టెనో.

పద్మ ఉలిక్కిపడి లేచింది.

"క్షమించండి. ఏదో ఆలోచిస్తూ ఉండిపోయేను. పదండివెళదాం" అన్నది పద్మ.

లంచ్రూంలో కాఫీ తాగుతూ కొత్తస్టెనో కథ తెలుసుకుంది పద్మ.

కొత్తస్టెనోకి బాధ్యతలుబొత్తిగాలేవుట. చదువుమీద మొహంమొత్తి వెరైటీకోసం



స్టెనో తేసి ఒకటీ రెండు ఎవ త్సరాల పలా గా ఉద్యోగంచేసి ఆ చ్చే దబ్బుతో (స తంత్రంగా) నగా త్రా కొనుక్కుని. సినిమాలు సరదాల ఆద్య కాలాన్ని ఎంజాయ్ చేసి, ఆపైన - అ ఢు తనకి నచ్చిన గాన్ని తనే ఎంచు గొని పెళ్లాడి, వాడి పిల్లల్నికని, వాడిక్కష్టమైతే ఉద్యోగంచేసి, కష్టమైతేమాని, వాడే తనుగా, తనే 'డుగా హాయిగా... ఇ రా వగైరా స్టెనో ఆశయాలను ఓపిగ్గా విన గలిగింది పద్మ.

"ఏ టి లా అయిపోయేరు? కోర్ క్కాత్తేనా?" ని పరామర్శించింది త్త స్టెనో.

మీగురించే ఆలోచిస్తున్నాను. మీరు చాలా అదృష్టవంతు" అన్నది. పద్మ.

"థేంక్స్" అన్నది కొత్తస్టెనో సిగ్గు నొలకపోస్తూ.

— ఆ సా యంత్రం పద్మ ఇంటికి వస్తుండగా, దా లో హాస్పిటల్ దగ్గ జగ న్నాథం తన పిల్లల్ని దగ్గరకు తీసు కుని ఏడుస్తున్నాడు.

పద్మ ఆగి యింది.

జగన్నాథా అతని బం ధు ల్లో ఒకరు ఓదార్చు న్నారు. మిగతావాళ అతనిచుట్టూ రారు.

"మనకెం ప్రాప్తమో. అ ంత వరకేవుంటుం . నిజమే... నువ్వూ మూ ఎవ్వరం అను లేదు. నిన్న అన్యాయం చేసి వెళ్లిపో ంది. ఏంచేస్తాం.. ల్లలు చూడు.. వాళ్ళ ముం దే నువ్వు వలా ఏడుస్తే ఎంత ప్రమాదమో తె సా? గుండె దిటవు చేసుకోవాలిమరి .. ..'

పద్మ, జగన్నాథానికి జరిగిన అన్యాయం పూర్తిగావిన్న - 'ఆవిడ' పురుడు పో సుకో డానికి హాస్పిటల్ కివచ్చి కానుపు క మవ ఠంవల్ల ప్రా ం పోగొట్టుకుందిట.

ఆ దుర్వా విని పద్మ త ట్టు కో లే క పోయింది. జగన్నాధాన్ని-ముఖ్యంగా ఆ పిల్లల్నిద్దర్నీ చి వెంటనే ఇంటికి రాలేక పోయింది. ందుచేత ఆరోజు ంటికి ఆలస్యంగా వెళ్ళింది.

ఇల్లు చేరు దంతో రెం డో వూ విన్నది.

అమ్మ!

గుమ్మంలోనే కూ ల వ కి పో యిం ది పద్మ.

— కర్మ కాండలన్నీ ము గి సే యి. రావలసిన వాళ్ళందరూ వచ్చారు.అందరూ, పోయిన అమ్మ గురించే తలుచుకు తలు చుకు ఏడ్చేరు.

వెళ్ళేముందు చిన్నతమ్ముడు అడిగేడు.

"అమ్మకింత సీ రి య స్ గా వుందని మాకు రాయకూడదా అక్కా! మేమంతా ఏమయ్యేమనుకున్నావ్?"

పెద్దాడు సంగనాచి—అట్నుంచి నరు క్కొచ్చి అన్నాడు.

"అమ్మని నేను తీసు కు పో దా మ ని మొన్ననే అనుకున్నాను. మావగారుకూడా ఆమాటే అన్నారు. కాని.. నాకా అదృష్టం లేదుమరి."

(చెల్లెలేమనుకుందోగాని - బ య టి కి మాత్రం ఏమీఅనలేదు. ఆడపిల్ల - ఒకరి దయాదాక్షిణ్యాలమీద బ్రతకవ ల సి న ది చొరవకొద్దీ హామీలు పలికే హోదా లేదు గదా!)

అప్పుడు, సరిగ్గా అప్పుడే — మొదటి సారిగా వెర్రికోపంతో అరిచింది పద్మ. ఏళ్ళతరబడి అనుభవించిన చేదునింక భరిం చలేక కేకలు పెట్టింది.

"ఒరేయ్ మీరంతా దొంగలూ, దుర్మా ర్గులూను. వెళ్ళిపోండింక. అమ్మకి సీరి యస్ గా వు ం ద ని నేను ఖబురంపలేదా? అమ్మని విడిచి మీరంతా ఎప్పుడు వెళ్ళి పోయేరో అప్పట్నుంచే అమ్మ బ్రతుకు సీరియస్ గా వుందిరా గాడిదా! అ మ్మ ని తెచ్చుకునేందుకు మీ మామగారి పర్మిషన్ గూడా సంపాయించేవ్రా త మ్ము డూ! భేష్... నీబతుకు పర్మిషన్లతోనే తెల్లారి పోతుందిరా దౌర్భాగ్యుడా! పొండి మగ వేషంలోవున్న ఆడవాళ్ళురామీరు. ఒక ఆడ దాని సంపాదనవల్ల బట్టకట్టిన వెధవలు. ఇవాళ నన్నా నిందించేందుకు వచ్చేరు? వెళ్ళండింక. వెళ్ళండి."

• • •

రోజూ జగన్నాథం పిల్లలిద్దరూ పద్మకి కనుపిస్తూనేవున్నారు. పెద్దవాడు చిన్న వాడి చేతిని పట్టుకుని రోడ్డుకి ఒకప్రక్కగా

... ప్తోంది పద్మ.

ఆ ... పించిన ... గాకుండా....వాళ్ళని ... చుకుని కన్నీ ... వుంది.

ఎప్పుడో ఒక ... సుకుని-తనమనసులో ... చెప్పాలనిపిస్తోంది ...

'నేనుగానీ మీరు ... నొకటి చెప్పాలని ... ప్పుడు నా బాధ్యతల ... నామీద ఆధారపడి ... వ్వుడు. నేనివాళ ... కాసించి నా కోరిక ... చిన్నలూ ... న్నాథంగారూ.. ... పెళ్ళికి తగిన ... గుర్తుచేస్తే, ఆ ... లేదంటే- కనీసం ... నౌతాను. ... వం చాలావుంది. ... నన్ను అమ్మని ... కుని న ... కండిసార్., ... కనికరించండి.."

